నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 316 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 3 సోమవారం,ఫిబ్రవరి,2025 | పేజీలు : 4+ | ₹3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad


## ఈ వస్తువులకి నో గ్యారంటీ నో వారంటీ

- మేడ్చల్ పట్టణంలో అసలుకు మించి నకిలీ వస్తువుల అమ్మకాలు
- ఇందులో ముఖ్యంగా మొబైల్ ఫోన్లు వాటికి సంబంధించిన సామాగ్రి
- స్ర్కూడ్రైవర్ పట్టిన ప్రతి ఒక్కరు మొబైల్ ఫోన్ టెక్నీషనే
- వినియోగదారులను ఆఫర్స్ పేరిట మభ్యపెట్టి అమ్మకాలు






మేడ్చల్ బ్యూరో జనవరి 02 (నగర నిజం): మేడ్చల్ పట్టణ ప్రాంతంలో మొబైల్ షాప్ లలో అసలుకు మించి నకిలీ వస్తువులు అమ్ముతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి వినియోగదారులను ఏరకంగా మోసం చేస్తున్నారనే విషయంపై నగర నిజం దినపత్రికలో ప్రత్యేక కథనం పక్క ఆధారాలతో ప్రచురితం కానున్నది వినియోగదారులారా తస్మాత్ జాగ్రత్త ఎవరు నకిలీ వస్తువులు కొనొద్దు మోసపోవద్దు మీరు కొనే యు.ఎస్.బి కేబుల్ కేబుల్ నుండి మొబైల్ ఫోన్ల డిస్ప్లే ల వరకు ప్రతి వస్తువుకు సంబంధించిన బిల్లులు తీసుకోండి ఇందులో మీకు మోసం జరిగినట్టు గుర్తిస్తే వెంటనే సంబంధిత శాఖ అధికారులను సంప్రదించండి అసలు సిసలైన ప్రత్యేక కథనంతో మీ ముందుకు రానున్నది నగరర నిజం పత్రికలో ప్రత్యేక కథనం త్వరలో మీ ముందు.........

## పాఠశాల తరగతి గదిలో చరవాణిలను వినియోగిస్తే చర్యలు తప్పవు : డీఈవో రమేష్ కుమార్



నాగర్‌కర్నూల్ ఫిబ్రవరి 2 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) నాగర్ కర్నూల్ మండలంలోని గగ్గలపల్లి ప్రాథమిక పాఠశాల తరగతి గదిలో సెల్‌ఫోన్ మాట్లాడుతున్న ఇద్దరు ఉపాధ్యాయులపై డీఈఓ రమేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఇద్దరు ఉపాధ్యాయుల సెల్ ఫోన్లను సీజ్ చేశారు. నాగర్ కర్నూల్ మండల పరిధిలోని గద్దలపల్లి ప్రాథమిక పాఠశాలలో తరగతి గదిలో ఉపాధ్యాయులు విద్యాబోధన చేయకుండా సెల్ఫోన్లను వినియోగిస్తున్న అంశాన్ని డీఈవో గుర్తించి, ఇద్దరు ఉపాధ్యాయులపై డిఈవో ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వారి చరవాణి లను సీజ్ చేశారు.

- **ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ....**

తరగతి గదిలో సెల్ఫోన్లు వినియోగిస్తే విద్యాబోధనపై ప్రభావం చూపుతోందన్న అంశంపై రాష్ట్ర విద్యాశాఖ సంచాలకులు గతంలోని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని ఉపాధ్యాయులకు డిఇఓ ఈ సందర్భంగా గుర్తు చేశారు.తరగతి గదిలో సెల్ఫోన్లను వినియోగిస్తే విద్యాబోధనకు అంతరాయంతో పాటు విద్యార్థుల ఏకాగ్రత, బోధనాలపై ప్రభావం చూపుతోందన్న ఉపాధ్యాయులకు కనీస స్పృహ లేకపోవడమేంటని డీఈవో ప్రశ్నించి ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో ఇకనుంచి ఏ పాఠశాలలోనైనా తరగతి గదుల్లో ఉపాధ్యాయులు సెల్‌ఫోన్ మాట్లాడడం నిషేధం అని, సీసీఏ మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డీఈవో హెచ్చరించారు.ఉపాధ్యాయుల సెల్ఫోన్లను ప్రధానోపాధ్యాయుని కార్యాలయంలో ఉంచాలని, వివిధ అంశాలపై హాజరు తదితర అంశాలకు ఉపాధ్యాయులు తమ వినియోగించే సెల్ఫోన్లను కేవలం ప్రధానోపాధ్యాయిని కార్యాలయంలోనే వినియోగించుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులందరూ ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని డిఈఓ రమేష్ కుమార్ కోరారు.అనంతరం పాఠశాల విద్యార్థుల సామర్థ్యాలను ఉపాధ్యాయుల హాజరుపట్టికను డీఈవో పరిశీలించారు. అనంతరం తాడూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల విద్యా బోధనను సమర్థవంతంగా అమలు చేస్తూ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ వెంట మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి, డిఇఓ కార్యాలయ సూపరింటెండెంట్ నాగేందర్ ఉన్నారు.

## ఇది కార్పొరేట్‌ల అనుకూల బడ్జెట్ బి.శివ వర్మ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి




కొల్లాపూర్ ఫిబ్రవరి 2 (నగరనిజం ప్రతినిధి ఎర్రంనాగేంద్రం) కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇది. బడా కార్పొరేట్‌ల ప్రయోజనాలను కాపాడే బడ్జెట్‌గా వున్నది. సామాన్య ప్రజలకు నేరుగా లబ్ది కల్పించేందుకు ఎటువంటి ప్రసంగమూ, పథకం లేదు. వేతన జీవులను పెద్దఎత్తున సంతృప్తి పరుస్తామని చెప్పి ముష్టి వేసినట్లు ఊరట కల్పించారు. దేశ ప్రజల (కార్పొరేట్‌లు) బడ్జెట్ అని ప్రధాని మోడీ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా వున్నది. ప్రజా వ్యతిరేకంగా వున్న బడ్జెట్‌ను నిరసిస్తూ నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండల కేంద్రంలో ఎన్టీఆర్ చివరస్తలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ పత్రాలను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కొల్లాపూర్ మండల కార్యదర్శి బి శివ వర్మ మాట్లాడుతూ..రాష్ట్రంలో ఇద్దరు బిజెపి మంత్రులు, 8మంది పార్లమెంట్ సభ్యులు వున్నప్పటికీ రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబట్టలేకపోయారు. రాష్ట్ర విభజన హామీలు గాలికొదిలేశారన్నారు. ఆదిలాబాద్‌లో సిసిఐ ఫ్యాక్టరీలు, రాష్ట్రంలో విమానాశ్రయాల ఏర్పాటుకు రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఐఎఫ్ఎం, హైస్పీడ్ రైల్వే ట్రాక్‌లకు నిధుల ఊసే లేదు. రాబోవు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కొన్ని రాష్ట్రాలకు మాత్రమే నిధులు కేటాయించారు. రు.50,65,345 కోట్లతో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో రు.12,76,338 కోట్లు, అనగా 25.2 శాతం వడ్డీల చెల్లింపుకే కేటాయించారు. వ్యవసాయ రంగానికి గతం కన్నా రు.10వేల కోట్లు తగ్గించారు. ఎరువుల సబ్సిడీకి రు.11వేల కోట్లు తగ్గించారు. ప్రధాని మోడీ దేశంలో 25 కోట్ల మందిని దారిద్రరేఖకు ఎగువకు తెచ్చామని చెబుతూనే, 2029 వరకు 80 కోట్ల మందికి 5 కిలోల చొప్పున రేషన్ షాపుల ద్వారా ఉచిత బియ్యం పంపిణీ చేస్తామన్నారు. ఉపాధి హామి పథకానికి 2023-24లో 89,154 కోట్లు ఖర్చు చేయగా, ప్రస్తుత బడ్జెట్‌లో రు.86వేల కోట్లు మాత్రమే కేటాయించారు. దళిత, గిరిజనులకు బడ్జెట్, సబ్‌ప్లాన్ క్రింద చేసినకేటాయింపులు ఆ వర్గాల అభివృద్ధికి ఏమాత్రం ఉపయోగపడడం లేదు. ఈ వర్గాలకు కేటాయించిన నిధులను నోడల్ ఆఫీసర్ ద్వారా ఆవాసాలు, రహదారులు, త్రాగునీరు, విద్య, వైద్య సౌకర్యాలు కల్పించినచో ఆ వర్గాల్లో కొంతమేరకైనా అభివృద్ధి జరుగుతుంది. దళితులకు 16శాతం కేటాయించాల్సి వుండగా, 5శాతం నిధులు మాత్రమే కేటాయించారు. గిరిజనులకు 7శాతం నిధులు కేటాయింపునకు బదులు 2శాతం కేటాయించారు. విద్య, వైద్య రంగాలకు చాలా స్వల్పంగా కేటాయింపులు 3శాతానికి లోపే కేటాయింపులు వున్నాయి. పారిశ్రామిక రంగం ఉత్పత్తికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. కార్పొరేట్లకు పన్ను రాయితీలు, బ్యాంకుల అప్పుల ఎగవేతకు అవకాశం కల్పిస్తూ తయారు చేసిన ఈ బడ్జెట్‌ను పారిశ్రామిక, వ్యవసాయ అభివృద్ధికి అనుకూలంగా తీర్చిదిద్దాలి. వలసలను, ఆత్మహత్యలను నిరోధించే విధంగా బడ్జెట్‌ను రూపొందించాలని సిపిఐ(ఎం) కొల్లాపూర్ మండల కమిటీ డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఎండి సలీం బత్తిని రాజు మధు సాయికుమార్ శంకర్ సత్య%శీ%, నారాయణ, రాజు, తదితరులు పాల్గొన్నారు.







## పెబ్బేటి లక్ష్మి దేవమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎల్లేని సుధాకర్

కొల్లాపూర్ పిబ్రవరి 2 (నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పెద్దకొత్తపల్లి మండలం కల్వకోల్ గ్రామానికి చెందిన పెబ్బేటీ లక్ష్మి దేవమ్మ గత కొన్ని రోజుల క్రితం అకాలంగా మరణించడం జరిగింది. నేడు వారి నివాసానికి వెళ్లి వారీ కుటుంబ సభ్యులను పరామర్శించికి మనోధైర్యాన్ని నింపారు నాగర్ కర్నూల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు, కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు.

## విద్యుత్ షాక్‌తో మాధవరంలో ఎద్దు మృతి



- **పరిశీలించిన విద్యుత్ శాఖ అధికారులు**

నారాయణపేట, ఫిబ్రవరి 2 (నగర నిజం ): నారాయణ పేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని మాధవరం గ్రామంలో విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మాధవరం గ్రామానికి చెందిన మేకల లక్ష్మయ్య రైతు పొలంలో నా సొంత ఎద్దు గడ్డిమేస్తుండగా విద్యుత్తు వైరు తగిలి ఎద్దు అక్కడికక్కడే మృతి చెందిందని రైతు మేకల లక్ష్మయ్య విద్యుత్ శాఖ అధికారి లైన్మెన్ వెంకటయ్య కు సమాచారం అందించారు. మృతిచెందిన ఎద్దును విద్యుత్ శాఖ అధికారి పరిశీలించడం జరిగింది. మృతి చెందిన ఎద్దు విలువ దాదాపుగా రైతు మేకల లక్ష్మయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు స్పందించి నష్టపరిహారం అందించే విధంగా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## తపోవన్ హైస్కూల్లో సామూహిక అక్షరాభ్యాసం

- వసంత పంచమి సందర్భంగా సరస్వతి పూజ,హోమం నిర్వహణ



ఫిబ్రవరి 02,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలంలోని డోకూరు సమీపంలో గల తపోవన్ హై స్కూల్లో వసంత పంచమి సందర్భముగా సరస్వతి హోమంను వేద పండితులచే నిర్వహించడం జరిగింది.హోమం అనంతరం సరస్వతి పూజ నిర్వహించి,నూతన విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వర్కుటి నిరంజన్ రెడ్డి మరియు మిగతా ఉపాధ్యాయులు చంద్రయ్య నర్సింహులు, అమర్నాథ్,అనుదీప్,అనురాధ, ఉమ,అపర్ణ,సబీహా,పావని, స్వప్న,శిరీష, భార్గవి, గౌతమి, కరిష్మా,రీతు,కనీస్,స్వర్ణలత, మౌనిక,జయంతి,భవాని పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా కన్మనూరు గ్రామ రహదారి



నారాయణపేట,ఫిబ్రవరి 2, (నగరనిజం ): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని కనుమనూరు గ్రామానికి వెళ్లే రహదారి అస్తవ్యస్తంగా మారిందని వాపోతున్నారు. మరికల్ గ్రామం నుండి కన్మనూర్ గ్రామానికి వెళ్లే రహదారి గుంతలమయం కావడంతో రాత్రి సమయంలో పలు వాహనాలు ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. సంబంధిత శాఖ అధికారులు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని కనుమనూరు గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి కనుమనూరు గ్రామానికి వెళ్లే రహదారి పనులు మరమ్మత్తులు చేపట్టాలని లేనియెడల కనుమనూరు గ్రామస్తులు ఆధ్వర్యంలో మరికల్ మండల కేంద్రంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

## సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దు

- **తస్మాత్ జాగ్రత్త జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్**
- **లోన్ ఆప్స్ ద్వారా అప్పు... మీ ప్రాణాలకు ముప్పు.**
- **సైబర్ నేరగాళ్లు డబ్బు దోచేస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి లేదా డయల్ 100 కి కాల్ చేయండి**




నారాయణపేట,ఫిబ్రవరి 2, ( నగర నిజం ): సైబర్ నేరగాళ్ల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతము అనేక రకాలుగా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేయడం జరుగుతుందని అవి: అధిక లాభాల కోసం ఆశపడి ఆన్లైన్లో పెట్టుబడి పెట్టకండి ఎవరో చెప్పింది విని లేదా సోషల్ మీడియాలో యాడ్స్ చూసి మోసపోకండి, మీరు పెట్టుబడి పెట్టండి మరియు మీ బంధుమిత్రులతో పెట్టుబడి పెట్టించి అదిక లాభాలు పొందండి అంటూ ఆశ చూపించే చైన్ ఇన్వెస్ట్మెంట్ మోసపూరితమైనదని గ్రహించండి. ఎవరైనా కొత్త వ్యక్తులు మీకు క్యూఆర్ కోడ్ పంపించి దాన్ని స్కాన్ చేస్తే మీకు డబ్బులు వస్తాయని చెప్తే నమ్మకండి అది సైబర్ మోసం అని గ్రహించండి. ఆన్లైన్ లోన్స్ గురించి లోన్స్ యాప్లను మీ ఫోన్ లో డౌన్లోడ్ చేసినప్పుడు మీ ఫోన్లో ఉన్న అన్ని ఫోన్ నెంబర్లు ఫోటోలు మరియు మీ వ్యక్తిగత వివరాలు యాప్ వారు మీ అనుమతి లేకుండా తీసుకుంటారు తర్వాత మీరు తీసుకున్న లోన్ తిరిగి కట్టిన ఎక్కువ డబ్బులు కట్టమని ఆ వివరాలతో వేధింపులకు గురి చేస్తారు తస్మాత్ జాగ్రత్త అని ఆన్లైన్ లోన్ ఆప్స్ ద్వారా లోన్స్ తీసుకోరాదని సూచించారు. లోన్ ఆప్స్ వేధింపులకు మీలో మీరే బాధపడవద్దు, క్షణికావేశాలకు పోవద్దు. మీ కుటుంబ సబ్యులకు, స్నేహితులకు చెప్పండి మరియు 1930 కి లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కస్టమర్ కేర్ నెంబర్ను సంబంధిత వెబ్సైట్ నుండి మాత్రమే తీసుకోవాలి సైబర్ నేరగాళ్లు గూగుల్ నందు నకిలీ కస్టమర్ కేర్ నెంబర్ నుంచి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పండుగలకు షాపింగ్ చేసే సమయంలో ఇచ్చే లాటరీ కూపన్లలో వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని ఎస్పీ సూచించారు. లాటరీ కూపన్‌లో నమోదు చేసే ఫోన్ నెంబరు, మెయిల్ ఐడీ వంటి వ్యక్తిగత వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి చేరే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎవరైనా ఈ తరహా మోసాల బారినపడితే 1930 కి ఫోన్ చేయాలని అన్నారు. తెలియని నెంబర్ నుంచి వాట్సాప్ లో కానీ ఇంస్టాగ్రామ్ లో కానీ ఫేస్బుక్లో కానీ వీడియో కాల్ చేసి ఫోటో లను న్యూడ్ ఫోటో లుగా మార్ఫింగ్ చేసి మీ బంధువులకి ఫోన్ చేస్తాము ,ఫోటోలు పంపిస్తాం ,యు ట్యూబ్ లో అప్లోడ్ చేస్తాం అంటూ ఇబ్బంది పెడుతున్నారు. పార్ట్ టైం జాబ్ ఇస్తామని, లాటరీ వచ్చింది అనో, గిఫ్ట్ వచ్చిందనో, కేవైసి అప్డేట్ చేయాలని చెప్పి సైబర్ నేరగాళ్లు పర్సనల్ డీటెయిల్స్ తీసుకొని డబ్బు కాజేస్తున్నారు. ఆన్లైన్ సైబర్ నేరగాళ్ల మోసాల్లో పడకుండా అప్రమత్తంగా ఉండడం అవశ్యకం అని ఎస్పీ తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని పోలీసులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని ఎస్పీ తెలిపారు. ప్రజలు మీరు జాగ్రత్తగా ఉండండి తోటి వారిని సైబర్ నేరాల బారిన పడకుండా వారికి అవగాహన కల్పించండి అని ఎస్పీ కోరారు.

# భగత్ సింగ్ నగర్‌లో మెగా జాబ్ మేళా



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 2, ( నగర నిజం): చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ లో ఆదిత్య ఆధ్వర్యంలో ఆదివారం మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా బిజెపి జనరల్ సెక్రెటరీ గిరి వర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు అనంతరం 350కు పైగా నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు పలు కంపెనీలలో సెలక్టర్ అయ్యారు ఈ కార్యక్రమంలో చింతల్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ రాజా సదానంద మేడ్చల్ జిల్లా ఓబీసీ జనరల్ సెక్రటరీ భానుచందర్ చింతల్ డివిజన్ అధ్యక్షులు రాజేష్ చారి శ్రీనివాస్ రెడ్డి సత్యం రాంసాయి యాదవ్ వంశీకృష్ణ పాల్గొన్నారు.

## పగిలిపోయిన జిబండ తండా బ్రిడ్జి...... నిలిచిపోయిన రాకపోకలు



- **పట్టించుకోని అధికారులు**



నారాయణపేట ఫిబ్రవరి 2, నగరనిజం): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని జి బండ తండా గ్రామానికి వెళ్లే రహదారి బ్రిడ్జి పగిలిపోవడంతో గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయని గ్రామ యువకుడు రమేష్ నాయక్ మరికల్ మండల కేంద్రంలో స్థానిక విలేకరుల సమావేశంలో తెలిపారు. పగిలిన బ్రిడ్జి గురించి పలుసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని ఆయన తెలిపారు. జి బండ తండా గ్రామానికి పలు వాహనాలకు రాకపోకలు నిలిచిపోయాయి అన్నారు. గ్రామానికి వచ్చే ఆర్టీసీ బస్సు కూడా నిలిచిపోయిందన్నారు. ఇట్టి విషయంపై సంబంధిత శాఖ అధికారులు పగిలిపోయిన బిడ్జి మరమత్తు పనులు చేయించాలన్నారు. గిరిజనుల ఆధ్వర్యంలో మరికల్ మండల కేంద్రంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

# భయాన్ని విడి పరీక్షలకు సిద్ధం కావాలి



నారాయణపేట,ఫిబ్రవరి 2( నగరనిజం):విద్యార్థులు పరీక్షల పట్ల భయాన్ని విడాలని సర్కిల్ ఇన్స్ పెక్టర్ శివశంకర్ అన్నారు. జిల్లాలో 22వ సంవత్సరం నిర్వహించిన పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ ను ఆదివారం ఎంఈఓలు బాలాజీ, బాల కిష్టప్ప, డీఈఓ కార్యాలయ సెక్టోరియల్ అధికారి నాగార్జున రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు ఇష్టంతో చదవాలని, ఉన్నత లక్ష్యాలను చేరెందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు పోవాలన్నారు. టెస్ట్ లో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు ప్రతిష్టలు తెచ్చి పెట్టాలన్నారు. టాలెంట్ టెస్టులు రాయడం వల్ల విద్యార్థుల్లోనూ ప్రతిభ బయటకు వస్తుందని, ఇలాంటి పోటీ పరీక్షల నిర్వహణ చేపట్టడం అభినందనీయమన్నారు. జిల్లావ్యాప్తంగా 40 పరీక్ష కేంద్రాలను ఏర్పాటుచేసి 120 మంది ఉపాధ్యాయుల సహకారంతో విజయవంతంగా పూర్తి చేయడం సంతోషకరమన్నారు. పారదర్శకతతో నిర్వహించే ఈ టెస్ట్ జిల్లాలో ఎంతో నమ్మకాన్ని తెచ్చి పెట్టిందని, భవిష్యత్తులో మరింత గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. పట్టణంలోని ఏస్వీఎస్ 330, రవితేజ 145, గురుకుల 93, మైనార్టీ స్కూల్ 28, మండలంలోని సింగారం గురుకుల 73, జాజాపూర్ 59, కోటకొండ 80 మందితో కలిపి 808 మంది పరీక్ష రాశారు. కార్యక్రమంలో నిర్వాహకులు షేర్ కృష్ణారెడ్డి, పారిజాత, గుంపు బాలరాజ్, దూస సీతారాములు, కనకప్ప, నర్సింహా, కిషోర్, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతయ్య, రాజేష్ కుమార్, రఘు రామేశ్వర్, అపర్ణ, మౌనిక, వెంకట్ రెడ్డి, కతలప్ప, శ్రీధర్, రాజశేఖర్, బసంత్ రెడ్డి, భగవంతు రెడ్డి పాల్గొన్నారు.

# ఉప్పల్ గడ్డ నుండి వరంగల్ బహిరంగ సభకు భారీగా తరలివేల్లిన బిసిలు

- **భారీ కాన్వాయ్ ను జన్డాఉపి ప్రారంబించిన భయ్యా వెంకటేశ్వర్లు యాదవ్**



హైదరాబాద్ ఫిబ్రవరి 2 (నగరనిజం న్యూస్ )తీర్మార్ మల్లన్న పిలుపుమేరకు వరంగల్ ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో జరగబోయే హలో బీసీ చైతన్య సభకు ఉప్పల్ గడ్డ నుండి భారీ కాన్వాయ్ తో భయ్యా వెంకటేశ్వర్లు యాదవ్ 20 , కార్లు రెండు బస్సులలో దాదాపు 200 మందితో బయలుదేరి వెళ్ళాడు. ఈ సందర్భంగా ఆయన కాన్వాయ్ ని జండా ఉపి ప్రారంబించారు. ఈ సందర్భంగా భయ్యా వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రము లో బీసీ నాయకుడు బీసీలు ఐక్యమయ్యే సమయం ఆసీనమైనది కావున ప్రతి ఒక్కరు ఆత్మవంచన చేసుకొని బీసీ గౌరవం కొరకు అందరు సంఘటితమై ముందుకు రావాలని భయ్యా వెంకటేశ్వర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఇక ఓసీల ఆగడాలు సాగవని ఎన్నాళ్లు మీ అరాచకాలు ఆధిపత్యాలు చూస్తూ ఊరుకుంటాం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బిడ్డలమంతా ఏకమవుతున్నాం మేమెంతో మాకంత అనే నినాదంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఓట్లు మాయి సీట్లు మియా ఇక సాగవు మీ కుట్రలు కుతంత్రాలు సగావన్నారు. ఈ సభకు బయలుదేరిన వారిలో భయ్యా వెంకటేశ్వర్లు యాదవ్ కనకయ్య ముదిరాజ్ వంశీ గణేష్ యాదవ్ శ్రీనివాస్ యాదవ్ నవీన్ యాదవ్ రామచందర్ వరలక్ష్మి అనూష ప్రసన్న రమాదేవి దుర్గా భారతి మౌనిక నవీన్ లతోపాటు 200 మంది బయలుదేరినారు


# దేవరకద్ర మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నూతన కమిటీ ఎన్నిక

- **కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడిగా ఎండీ జమిల్ నియామకం**
- **జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ ఫయాజ్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక**



ఫిబ్రవరి 02,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండల మైనార్టీ కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికలు చేసినట్లు జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండి ఫయాజ్ తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దేవరకద్ర మండల మైనార్టీ అధ్యక్షుని ఎంపికను మండలంలోని అన్ని గ్రామల గ్రామాల మైనార్టీ నాయకుల సమక్షంలో ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా దేవరకద్ర మైనారిటీ మండల అధ్యక్షులు ఎండి జమీల్,మండల్ ఉపాధ్యక్షుడిగా ఎండీ రియజ్,యండి ఫక్రు,దేవరకద్ర టౌన్ అధ్యక్షుడిగా సయ్యద్ సైఫ్ అలీ,టౌన్ ఉపాధ్యక్షుడిగా సయ్యద్ నవజ్ ను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు జిల్లా అధ్యక్షుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కన్వీనర్ మహమ్మద్ సాదిక్,నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు ఎండి షఫీ,దేవరకద్ర మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ ఫరూక్ అలీ,నాయకులు సయ్యద్ ఇనాయత్ అలీ,ఖాజా కుతుబుద్దీన్,సుల్తాన్,మథిన్ తదితరులు పాల్గొన్నారు.

## కన్మనూర్ గ్రామంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నారాయణపేట, ఫిబ్రవరి 2 ( నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండలంలోని కన్మనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 25 సంవత్సరాల క్రితం పదవ తరగతి చదువుకున్న 1998-99 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ వేడుకలు ఆదివారం పాఠశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సరస్వతి దేవి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు పాదపూజ, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను ఒకరికొకరు నెమరు వేసుకున్నారు. జీవితంలో ఎన్నో సంతోషకరమైన సందర్భాలు వస్తాయి కానీ ఇలాంటి సంతోషకరమైన దినం మళ్ళీ రాదని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంప్రకాష్ గుప్తా, హన్మిరెడ్డి, వెంకట్రాములు, గోపాలరావు, రహమాన్, అమ్మక్క, పూర్వ విద్యార్థులు బండారి మల్లేష్, జయరాం నాయక్, రాజేష్, రవీందర్, దీప్లా నాయక్ ప్రవీణ్, పెంటప్ప, తిరుపతి, రాజేందర్, వంశీకృష్ణ, సురేందర్, శ్రీనివాసులు, అనిత, రాధిక, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ మైనార్టీ ప్రజల హక్కుల కోసం ఆర్.పీ.ఐ రాజీలేని పోరాటం- కేంద్రమంత్రి రాందాస్ అతివాలే

- **శంషాబాద్ ఎంఎంఆర్ గార్డెన్ వేదికగా తెలంగాణలో ఆర్.పీ.ఐ(ఏ) పార్టీకి అంకురార్పణ చేసిన జాతీయ అధ్యక్షుడు రాందాస్ అతువాలే**









రాజేంద్రనగర్, ఫిబ్రవరి 2 (నగరనిజం ప్రతినిధి): ఆర్.పి.ఐ జెండా కింద దేశవ్యాప్తంగా క్రిస్టియన్ మైనార్టీ ప్రజానీకాన్ని ఏకం చేసి వారి సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం సాగిస్తామని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, కేంద్రమంత్రి రాందాస్ అతువాలే ప్రకటించారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 78 ఏళ్ళు గడుస్తున్నా రాజ్యాంగం ప్రకారం క్రిస్టియన్ మైనార్టీ ప్రజానీకానికి దక్కాల్సిన హక్కులు దక్కడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఎం.ఎం.ఆర్ గార్డెన్ వేదికగా తెలంగాణ రాష్ట్రంలో ఆర్.పీ.ఐ పార్టీకి రాందాస్ అతువాలే అంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేంద్రమంత్రి, ఆర్.పీ.ఐ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాందాస్ అతువాలే... క్రిస్టియన్ మైనార్టీ ప్రజలతోపాటుదళిత క్రైస్తవుల పై జరుగుతున్న దాడుల పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. క్రిస్టియన్ మైనార్టీ ప్రజలపై జరుగుతున్న దాడులకు ఆర్.పీ.ఐ పార్టీ ధీటైన జవాబు ఇస్తుందని ప్రకటించారు. స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లు గడుస్తున్నా భారత రత్న బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం దక్కాల్సిన హక్కులు క్రిస్టియన్ మైనార్టీ ప్రజలకు దక్కడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామ గ్రామానికి ఆర్.పీ.ఐ పార్టీని తీసుకెళ్లి బలోపేతం చేస్తామని రాందాస్ అతువాలే ప్రకటించారు. ఆర్.పీ.ఐ జెండా కింద క్రిస్టియన్ మైనార్టీ ప్రజల హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటం సాగిస్తామన్నారు. అదేవిధంగా తెలంగాణలో రైతాంగ సమస్యలు, మహిళలు, నిరుద్యోగ సమస్యపై తమ పార్టీ రాజీలేని పోరాటం సాగిస్తుందని రామ్ దాస్ అతువాలే ప్రకటించారు.

- **స్థానిక ఎన్నికల్లో పోటీకి సిద్ధం కండి - రాందాస్ అతువాలే**

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధం కావాలని ఆర్.పీఐ రాష్ట్ర నేతలకు రాందాస్ అతువాలే పిలుపునిచ్చారు. ఎన్డీఏ కూటమి గా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తామని ఆయన ప్రకటించారు. ఈ మేరకు గ్రామ గ్రామాన పార్టీని పటిష్టం చేయడానికి యంత్రాంగం సంసిద్ధం కావాలని రాందాస్ అతువాలే దిశా నిర్దేశం చేశారు.

- **రాందాస్ అతువాలే కు ఘనంగా సన్మానం**

ఈ సందర్భంగా పార్టీ పతాక ఆవిష్కరణ అనంతరం కేంద్రమంత్రి, ఆర్.పి.ఐ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాందాస్ అటువాలే ను ఆ పార్టీ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నేతలు ఘనంగా సన్మానించారు. అంతకుముందు శంషాబాద్ లో సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రామ్ దాస్ అతువాలే కు పార్టీ నేతలు కార్యకర్తలు అపూర్వరీతిలో స్వాగతం పలికారు. ఆయనపై పూల వర్షం కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.పీ.ఐ జాతీయ మైనార్టీ సెల్ అధ్యక్షుడు జాన్ మస్క్, జాతీయ కమిటీ సభ్యులు పేరం నాగేశ్వరరావు, ప్రభుదాస్, ఆర్.పీ.ఐ రాష్ట్ర అధ్యక్షుడు పసుల రవి, పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మానంద రెడ్డి, పార్టీ సీనియర్ నేతలు గోరెక్ తదితర నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# -అభినవ అంబేద్కర్ రాందాస్ అతువాలే - ఆర్.పీ.ఐ మైనార్టీ సెల్ అధ్యక్షుడు జాన్ మస్క్









రాజేంద్రనగర్, ఫిబ్రవరి 2(నగరనిజం ప్రతినిధి):దళితులతో పాటు బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్న ఏకైక నాయకుడు రాందాస్ అతువాలే అభినవ అంబేద్కర్ అని ఆర్.పీ.ఐ మైనార్టీ సెల్ జాతీయ అధ్యక్షుడు జాన్ మస్క్ ప్రకటించారు. రాందాస్ అతివాలే సారథ్యంలో ఆర్.పి.ఐ పార్టీ ఆవిర్భావం నేపథ్యంలోనే ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులకు రూపకల్పన జరిగిందని ఆయన పేర్కొన్నారు. మరోవైపు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టి సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా ఖర్చు చేసేలా పాలకులపై ఆర్.పీ.ఐ పోరాటం చేస్తుందని జాన్ మస్క్ ప్రకటించారు. ఆదివారం నాడు రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ ఎంఎంఆర్ గార్డెన్ లో జరిగిన పార్టీ ఆవిర్భావ వేడుకలో జాన్ మస్క్ ప్రసంగించారు. రాందాస్ అతివాలే కృషి పోరాటం ఫలితంగానే దేశవ్యాప్తంగా దళితుల తో పాటు బడుగు బలహీన వర్గాల ప్రజానీకానికి రాజ్యాంగం ప్రకారం దక్కాల్సిన హక్కులు దక్కుతున్నాయని అభిప్రాయపడ్డారు. దళితులు, క్రిస్టియన్ మైనార్టీలతోపాటు బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే అది ఒక్క ఆర్.పీ.ఐ పార్టీతోనే సాధ్యమని జాన్ మస్క్ ప్రకటించారు. సోషల్ జస్టిస్ ఎంపవర్మెంట్ శాఖకు రాందాస్ అతువాలే కేంద్ర మంత్రిగా ఉండడం మన అదృష్టమని ప్రకటించారు. దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల్లో అంబేద్కర్ ఆశయాల సాధన కోసం నిస్వార్థంగా కృషి చేస్తున్న ఏకైక వ్యక్తి కేంద్రమంత్రి రాందాస్ అతువాలే అని జాన్ మస్క్ ప్రశంసలతో ముంచెత్తారు. అంబేద్కర్ ఆశయాల కోసం కృషి చేస్తున్న రాందాస్ అతువాలే అభినవ అంబేద్కర్ అని కొనియాడారు. మరోవైపు ఎస్సీ, ఎస్టీల తో పాటు బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచేది ఒక ఆర్.పీ.ఐ పార్టీ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా ఖర్చు చేసేలా ఆర్.పీ.ఐ కృషి చేస్తుందని జాన్ మాస్క్ ప్రకటించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని జాన్ మస్క్ వెల్లడించారు.

## శంషాబాద్ మల్లన్న స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

- **శంషాబాద్ లో ఘనంగా మల్లన్న స్వామి జాతర**





రాజేంద్రనగర్, ఫిబ్రవరి 2(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ మల్లన్న స్వామి జాతర వేడుకలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. ఆదివారం నాడు ఘనంగా జరిగిన మల్లన్న స్వామి జాతర వేడుకలోఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఆర్ గణేష్ గుప్తా, కొడిగంటి చంద్రారెడ్డి, శంషాబాద్ మండల్ మాజీ జెడ్పిటిసి నీరటి ముదిరాజ్, మాజీ కౌన్సిలర్లు సంజయ్ యాదవ్, మేకల వెంకటేష్ ముదిరాజ్,బీజేపీ నేత నానావల్ కుమార్ యాదవ్,స్థానిక కాంగ్రెస్ నేతలు భీమ్ రావు యాదవ్, నందు,సుధాకర్ గౌడ్, సురేష్,వేమా గౌడ్, జ్ఞానేశ్వర్ యాదవ్, నాగేష్ యాదవ్, శ్రీధర్ యాదవ్, కిరణ్ యాదవ్ తదితర నేతలు... మల్లన్న స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన స్వామివారి కల్యాణోత్సవంలో బిల్లా ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు.



Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఘనంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల బోనాలు



మహేశ్వరం ఫిబ్రవరి 02 (నగరనిజం)శ్రీ శివగంగా రాజరాజేశ్వర స్వామి రాజరాజేశ్వరి దేవి మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉత్సవాలకు ముందు అమ్మవారికి బోనాలు సమర్పించడం ఆనవాయితీ ప్రతి సంవత్సరం లాగానే ఈ సారి కూడా ఆలయ కమిటీ చైర్మన్ అల్లె కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఎంతో ఘనంగా హంగు ఆర్భాటాలతో శివసత్తుల నృత్యాలతో ఒగ్గుడోలు డప్పు చప్పులతో అమ్మవారి బోనాలు రాజరాజేశ్వరి అమ్మవారికి అలాగే గడికోట మైసమ్మ అమ్మవారికి ఘనంగా సమర్పించారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు మునగపాటి నవీన్, పోతర్ల సుదర్శన్, కూన యాదయ్య, కర్రొల్ల చంద్రయ్య, నిమ్మగూడెం సుధీర్ గౌడ్, టి%శీ%గిరికార్ నాగేశ్వర్, మిద్దింటి ప్రభాకర్, కాడెమోని ప్రభాకర్, పోతర్ల తిరుపతయ్య, శంకర్ జి కుమారులు ఏకలవ్య, గుడి డైరెక్టర్లు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో జోరు పెంచిన జెల్లపల్లి నరేందర్

- సీమాపురి అసెంబ్లీ నియోజకవర్గంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ నేత నరేందర్.
- కూరగాయల మార్కెట్లో రైతుల వద్దకు వెళ్లి ఓట్ల కోసం అభ్యర్థన





రాజేంద్రనగర్, ఫిబ్రవరి 2(నగరనిజం ప్రతినిధి):ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు గడువు సమీపిస్తుండడంతో సీమాపురి అసెంబ్లీ నియోజకవర్గానికి ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్ ప్రచారంలో దూకుడు పెంచారు. గ్రామ గ్రామానికి వెళ్లి ప్రజలను కలుసుకుంటూ ఓట్ల కోసం అభ్యర్థిస్తున్న నరేందర్.... అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పరాహత్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రాధేయపడుతున్నారు. ఈ మేరకు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారంలో దూకుడుగా వెళ్తున్న ఎన్నికల ఇంచార్జ్ జెల్లపల్లి నరేందర్....ఏఐసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షుడు రాజేష్ లిలోత్య, జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు విజయ్ కుమార్ తో కలిసి గడప గడపకూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నాడు సీమపురి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని కూరగాయల మార్కెట్లో విస్తృతంగా పర్యటించిన జెల్లపల్లి నరేందర్... రైతులతో ముచ్చటిస్తూ వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పరాహత్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడేది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. ప్రజా సేవలో ప్రాణాలను అర్పించిన ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ త్యాగాలను గుర్తుంచుకొని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని నరేందర్ ప్రాధేయపడ్డారు.


## కేంద్ర బడ్జెట్ పై విలేకర్లతో మాట్లాడినా చేవెళ్ల నియోజికవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి

## భీం భారత్, తెలంగాణ రాష్ట్ర టిపిసిసి అధికార ప్రతినిధి, స్పోక్స్ పర్సన్ గౌరిసతీష్



మొయినాబాద్, 02(నగర నిజం): కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి మోండి వైఖరి చూపిస్తుందని అనడానికి కేంద్ర బడ్జెట్యే నిదర్శనం అని తెలంగాణ రాష్ట్ర టిపిసిసి అధికార ప్రతినిధి, స్పోక్స్ పర్సన్ గౌరిసతీష్, చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్భరత్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు అమర్నాథ్రెడ్డిలు పేర్కొన్నారు.. ఆదివారం మండల పరిధిలోని అజీజ్ నగర్ చౌరస్తాలో గల భీమ్భరత్ కాంగ్రెస్ కార్యాలయంలో బడ్జెట్పై విలేకరుల సమావేశాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు. మాణయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో గౌరీసతీష్ తో పాటు భీమ్భరత్, అమర్నాథ్రెడ్డిలు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కేంద్రంలో పార్లమెంట్ లో విడుదల చేసిన బడ్జెట్ 66 వేల కోట్లు విడుదల చేస్తే తెలంగాణకు ఇచ్చింది గాడిద గుట్టు అని ఎద్దేవ చేశారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది ఎంపిలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు బీజేపీ పార్టీ తరపున గెలుపొందిన ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్న అందులో ఇద్దరు కేంద్ర మంత్రులు బండి సంజయ్, గంగపురం కిషన్రెడ్డిలు ఉన్నారని వీరంతా కలిసి తెలంగాణకు గాడిద గుడ్డు నిధులు తెచ్చారని పేర్కొన్నారు. రాష్ట్రంలో గెలుపొందిన బీజేపీ ప్రజాప్రతినిధులు కనీసం ఆత్మపరిశీలన చేసుకోని బీజేపీ రాష్ట్రానికి ఇచ్చింది. చేసింది ఏందో తెలుసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం లో బీజేపీ పార్టీ. కొనసాగుతున్నా రాష్ట్రం నుంచి పన్నులు, జీఎస్టి తీసుకున్నప్పటికి రాష్ట్రానికి ఇచ్చే అర్హత లేదా అని ప్రశ్నించారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఏమైయాయని ప్రశ్నించారు. కేంద్రంలో ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, బిహార్ ఆయా రాష్ట్రాలకు కేంద్ర బడ్జెట్ ద్వారా నిధులు ఇవ్వడానికి వస్తుంది కానీ తెలంగాణ రాష్ట్రానికి ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు. గతంలో బీజేపీ ప్రభుత్వం అన్నమాదిరిగానే తెలంగాణకు గాడిద గుడ్డు అన్నట్లు తెలంగాణ బడ్జెట్ విడుదలలో గాడిద గుడ్డే ఇచ్చారని పేర్కొన్నారు. బీజేపీ పార్టీ అంటే పెట్టుబడిదారుల పార్టీ అని గబ్బర్సింగ్ లాంటి ట్యాక్సు వసూలు చేసుకోని తెలంగాణ రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంపై నరేంద్రమోడీ కక్షపూరితంగానే బడ్జెట్ విడుదల చేశారని పేర్కొన్నారు. ఈ అన్యాయంపై నేటి నుంచి బీఆర్ అంబేద్కర్కు జిల్లాల వారిగా నియోజకవర్గాల వారిగా విగ్రహాల వద్ద నిరసన తెలుపూ వినతిపత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఇద్దరు మంత్రులు ఉన్నా నరంలేని నాలుక లాంటి వారని దమ్ము, ధైర్యం ఉంటే బడ్జెట్పై మాట్లాడి తెలంగాణకు తీసుకురావాలని వారు హెచ్చరించారు. ఎనిమిది ప్లస్ ఎనిమిది అంటే తెలంగాణ రాష్ట్రంలో ఎనిమిది మంది ఎంపిలు, ఇద్దరు మంత్రులు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నా తెలంగాణ రాష్ట్రానికి ఏం న్యాయం చేస్తున్నారో చూపించాలని వారు. ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమాలను చూసి ఓర్వలేక బీజేపీ నాయకులు విమర్శలే తప్ప ఈ బడ్జెట్పై ఎందుకు మాట్లాడలేకపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి భీమ్భరత్, మొయినాబాద్ మండల మాజీ జెడ్పిటీసీ కంజర్ల భాస్కర్, ఎన్కెపల్లి మాజీ సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తమ్మలి మాణయ్య, మాజీ సర్పంచ్లు సత్యనారాయణ, రాజేందర్, భద్రప్ప, వెంకట్రెడ్డి, సర్దార్నగర్ మార్కెట్ కమిటి డైరెక్టర్ కొత్త జైపాల్రెడ్డి, నాయకులు సంజీవరెడ్డి, కేబుల్ రాజు, మర్రి రవీందర్రెడ్డి, నర్సింగ్రావు, పెంటారెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ధన్వాడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన, ధర్నా




- ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి నరహరి

నారాయణపేట, ఫిబ్రవరి 2,( నగరనిజం ): నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో సోమవారం ఉదయం 10.00 గంటలకు నారాయణపేట జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో మన రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిన దృష్ట్యా ,మన రాష్ట్రం పై సవతి ప్రేమ చూపిస్తున్నందుకు బిజెపి పార్టీ ద్వంద నీతిని తీవ్రంగా ఖండిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ.మహేష్ కుమార్ గౌడ్ గారి పిలుపు మేరకు మన ప్రియతమ నేత,నియోజకవర్గ బాధ్యులు గౌరవనీయులు శ్రీ.కుంభం.శివకుమార్ రెడ్డి మరియు పేట జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి గారి ఆధ్వర్యములో నిరసన కార్యక్రమము కలదు. కావున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ఇట్టి కార్యక్రమమునకు తప్పక హాజరుకాగలరని ఆయన కోరారు.

## పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి సహకారంతో మంచినీటి సౌకర్యం



**నారాయణపేట, ఫిబ్రవరి 2, ( నగర నిజం ): నారాయణపేట శాసన సభ్యురాలు చిట్టెంపర్ణిక రెడ్డి సహకారంతో నిధుల ద్వారా మండల పరిధిలోని యంనోని పల్లె గ్రామంలో గ్రామ సౌకర్యం గల బోరు వేసిన యంనోని పల్లి కురువ సోదరులకు గల శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ బండారు సౌకర్యంగా పైపులైన్ ద్వారా నీటి వసతి చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కాంగ్రెస్ నాయకులు బోయ నర్సింలు నవాబ్ మియా గురు కృష్ణయ్య కాజప్ప శివ స్వామి పాల్గొనడం జరిగింది.**

## నేలకొండపల్లిలోని భక్తరామదాసు ధ్యానమందిరంలో జరిగిన భక్త రామదాసు జయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,





ఖమ్మం :ఫిబ్రవరి 2,(నగర నిజం బ్యూరో ):ఘన స్వాగతం పలికిన ఉత్సవ నిర్వాహకులుభక్త రామదాసు విగ్రహానికి పూలమాల వేసి.... శ్రీ సీతారామ చంద్రస్వామి స్వామి వార్లకు ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొంగులేటి

- **ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....**

భక్తరామదాసు రాముల వారి కోసం అనేక కష్టాలు పడి భద్రాచలంలో రామాలయం నిర్మించారు..అలాంటి భక్త రామదాసు మన ప్రాంతంలో పుట్టడం మన అదృష్టంప్రతి సంవత్సరం రామదాసు జన్మస్థలం నేలకొండపల్లిలో జయంతి ఉత్సవాలను నిర్వాహకులు అత్యంత ఘనంగా జరుపుతున్నారుఅతి త్వరలోనే ప్రభుత్వం తరుపున రూ. 2.65 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించి ధ్యాన మందిరం అభివృద్ధికి కావాల్సిన అన్ని సదుపాయాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇస్తున్నాను ప్రతీ ఒక్కరూ గుర్తు పెట్టుకునేలా రామదాసు మందిరాన్ని అభివృద్ధి చేస్తాం

# వర్తమాన్ యోగా ఇంటర్నేషనల్ ట్రైనింగ్ సెంటర్ ఖమ్మం లో ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





ఖమ్మం :ఫిబ్రవరి 2,(నగర నిజం బ్యూరో ):వర్తమాన్ యోగా ఇంటర్నేషనల్ ట్రైనింగ్ సెంటర్ ఖమ్మంలో ప్రారంభించడం జరిగినది. లిముఖ్య అతిథులుగా వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు మరియు ఖమ్మం పట్టణ మేయర్ ఈ శ్రీమతి పునుకొల్లు నీరజ గారు విచ్చేసి ప్రారంభించడం జరిగినది .సెంటర్ నిర్వాహకులు శ్రీ ఆదినారాయణ, శ్రీమతి సంధ్యా, మరియు శ్రీమతి సమత ఇంకా కొందరు యోగా గురువులు విచ్చేసి కార్యక్రమం విజయవంతం చేసారు. ఈ సెంటర్ లో ఇంటర్నేషనల్ స్టాండర్స్ తో కూడిన యోగా నిర్వహించబడును.ఈ మంచి అవకాశాన్ని వీటితో పాటు జనరల్ యోగా, తెరపీ యోగా / రెగ్యులర్ యోగా జరుగుతాయి. ఈ మంచి అవకాశాన్ని ఖమ్మం పట్టణ ప్రజలు వినియోగించు కోవలసినదిగా వర్తమాన్ యోగా సెంటర్ నిర్వాహులు ఆకాంక్షిస్తున్నారు.

శివ నామస్మరణతో మారుమోగిన వెంకటాయపల్లి

## వైభవంగా జరిగిన భ్రమరాంబ మల్లికార్జున స్వామి మహా పడిపూజ





జనవరి 02,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామంలో శివ స్వాముల ఆధ్వర్యంలో శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి మహా పడిపూజ కన్నుల పండుగగా జరిగింది.ఈ సందర్భంగా ఉదయం స్వామివారిని గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించారు.అనంతరం పరమేష్ గురుస్వామి ఆధ్వర్యంలో మహా పడిపూజ చేయడం జరిగింది.ఈ పూజ లో ఒక పక్కన భక్తుల పూలకాలు,మరో పక్కన శివనామ స్మరణతో వెంకటాయపల్లి గ్రామం మారుమోగింది.పూజా అనంతరం శివ స్వాములకు,భక్తులకు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది.సాయంత్రం వీరభద్ర స్వామి నందికోళ్ల సేవ కార్యక్రమం చేశారు.ఈ సందర్భంగా వీరభద్రుని ఖడ్గాలు చదువుతూ గ్రామంలో ఊరేగింపు చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన శివస్వాములు మరియు గ్రామ పెద్దలు,మహిళలు,యువకులు పాల్గొన్నారు.

# -ఎస్సీ,ఎస్టీ విద్యార్థుల సంక్షేమంపై దృష్టి పెట్టండి - కేంద్రమంత్రికి లక్ష్మీ నివాస్ వినతి

- కేంద్రమంత్రి రాందాస్ అతువాలే ను కలుసుకున్న టి.ఎస్.ఎస్.ఓ అధ్యక్షుడు లక్ష్మీ నివాస్
- విద్యా వ్యాప్తి, సామాజిక న్యాయం అనే అంశాలపై కేంద్ర మంత్రితో చర్చించిన లక్ష్మీ నివాస్





రాజేంద్రనగర్, ఫిబ్రవరి 2(నగరనిజం ప్రతినిధి):టి.ఎస్.ఎస్.ఓ రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీ నివాస్ కేంద్ర మంత్రి రామ్ దాస్ అతువాలే ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆదివారం నాడు శంషాబాద్ పర్యటనకు విచ్చేసిన సందర్భంగా మంత్రి తో లక్ష్మీ నివాస్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ విద్యార్థుల హక్కులతో పాటు యువతకు విద్యా, ఉపాధి, సంక్షేమ పథకాల అమలు గూర్చి ఈ సందర్భంగా లక్ష్మీనివాస్ రాందాస్ అతువాలే తో చర్చించారు. అదేవిధంగా ఎస్సీ హాస్టల్లో విద్యార్థుల సంక్షేమం కోసం కేంద్రం ప్రత్యేక చొరవ తీసుకోవాలని లక్ష్మీనివాస్ విజ్ఞప్తి చేశారు. మరోవైపు నిరుపేద విద్యార్థులతో పాటు వెనుకబడిన విద్యార్థులకు మెరుగైన విద్య, విద్యాలయాల్లో సదుపాయాల కల్పన, సామాజిక న్యాయం తో పాటు సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన కేంద్ర మంత్రి రాందాస్ అతువాలే కు విజ్ఞప్తి చేశారు. మరోవైపు ఎస్సీ ఎస్టీ తోపాటు బడుగు బలహీన వర్గాలకు చెందిన యువతకు ఉపాధి అవకాశాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని లక్ష్మీ నివాస్ కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన కేంద్ర మంత్రి రాందాస్ అతువాలే.... టి.ఎస్.ఎస్.ఓ లేవనెత్తిన సామాజిక అంశాలను కేంద్రం ముందు ఉంచుతానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి.ఎస్.ఎస్.ఓ సంఘ నేతల తో పాటు పలువురు సామాజిక ఉద్యమకారులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఉన్న వారికి ఎల్.ఓ.సి అందజేత

- పేట ఎమ్మెల్యే సహకారంతో...



**నారాయణపేట, ఫిబ్రవరి 2, ( నగరనిజం): నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రానికి చెందిన మణెమ్మ కుటుంబ సభ్యులకు హైదరాబాదులో అనారోగ్యంతో ఆసుపత్రిలో హైదరాబాదులో చేరారు. ఈ విషయంపై నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి కలవగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి చిట్టెం మాధవరెడ్డి రూ లక్ష యాభై వేలు ఎల్ఓసిని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజుద్దీన్,భాను ప్రకాష్, రాఘవేంద్ర, మండల స్థాయి గ్రామస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.**

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఈనెల 6న జరిగే పాలేరు నియోజకవర్గ యాదవుల విస్తృత స్థాయి సమావేశమును జయప్రదం చేయండి



- కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు

ఖమ్మం :ఫిబ్రవరి 2, (నగర నిజం బ్యూరో ) రూరల్ : అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఈనెల 6 వ తారీఖున ఎస్ ఆర్ బ్రదర్స్ ఫంక్షన్ హాల్ , కూసుమంచిలో పాలేరు నియోజకవర్గం స్థాయి యాదవులు , గొర్రెల పెంపకం దారుల సమావేశం జరుగుతుందని , యాదవులు , గొర్రెల పెంపకం దారుల సమస్యలను పరిష్కారం కొరకు జరిగే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ , జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య , జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు . ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరిలో పాలేరు నియోజకవర్గ స్థాయి యాదవుల విస్తృత స్థాయి సమావేశము కొరకు కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది . అనంతరం అఖిల భారత యాదవ మహాసభ నాయకులు మాట్లాడుతూ ఏ పార్టీ అయినా అధికారంలోకి రాకముందు యాదవులకు అనేక హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకుంటున్నారే తప్ప యాదవులకు ఎప్పుడు న్యాయం చేయలేదని , యాదవుల కులవృత్తి అయిన గొర్రెల పెంపకం ను అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చి , చివరికి మోసం చేస్తున్నారని మనం వాటిని భరించటం మనకు అలవాటైందని ముఖ్యంగా యాదవులు ఐక్యంగా నిలబడి సమస్యలకు పోరాటం చేయకపోవడం కూడా ఇందుకు ప్రధాన కారణం అని పేర్కొన్నారు . రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లో యాదవులకు సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని , కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా గొర్రెల పెంపకం దారులకు న్యాయం చేయాలని , చేయని పక్షంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి ఐక్యంగా సమస్యలపై యుద్ధాన్ని చేస్తామని పిలుపునిచ్చారు . ఈ సమావేశంలో జిల్లా , రాష్ట్ర జాతీయ స్థాయి నాయకులు పాల్గొంటున్నారని తెలిపారు . ఈ కార్యక్రమంలో మొరిమేకల నాగేశ్వరరావు , సోమనబోయిన లింగయ్య , మారుతీ ఎట్టయ్య , పొదిలా సతీష్ , గోనె వెంకటనారాయణ , గజ్జి సూర్య నారాయణ , మెండెం వెంకటేశు , గొల్లన వీరభద్రం , నాగన బోయిన నాగరాజు , మాలెపు కృష్ణయ్య , బుర్ర రాధాకృష్ణ , కాశయ్య , బొల్లినేని నాగేశ్వరరావు , బట్టు మధు , మాగంటి చందర్ రావు , మాగంటి కేశవరావు , అశోక్ తదితరులు పాల్గొన్నారు .

# ఆకట్టుకున్న రూహాని కూచిపూడి అకాడమీ చిన్నారులు

- చిన్నారులను ఆశీర్వదించిన దైవజ్ఞ శర్మ.





కూకట్‌పల్లి ఫిబ్రవరి 02,(నగర నిజం ప్రతినిధి నరేష్) :తెలుగు వారి సంస్కృతిలో కూచిపూడి నృత్యానికి అత్యంత ప్రజాదరణ ఉందని, అంతరించిపోతున్న ఈ నృత్యకళను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి తెలుగువారిపై ఉందని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ అన్నారు. నగరంలోని బిర్లా భాస్కర్ ఆడిటోరియంలో మేరా భారత్ మహాన్, నాలుగవ సీజన్ లో భాగంగా హైదర్ నగర్ డివిజన్ ఆదిత్య నగర్ లోని రుహని కూచిపూడి డ్యాన్స్ అకాడమీ నిర్వాహకులు నేరెళ్ల కల్పన ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రుహాని కూచిపూడి నృత్య అకాడమీ లోని చిన్నారులందరు తమ అద్భుతమైన నృత్య ప్రదర్శన ప్రదర్శించారని కొనియాడారు. చిన్నారులు చేసిన నాట్య ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిందనడంలో సందేహం లేదన్నారు. చిన్న వయసులోనే ఆ చిన్నారులు చేసిన ప్రదర్శన ఆకట్టుకోవడంతో పాటు కూచిపూడి నృత్యాన్ని భావితరాలకు అందించడానికి తమ వంతు కృషి చేయాలనే సంకల్పం కలుగుతుందనడంలో సందేహమే లేదన్నారు. చిన్న వయసులోనే అద్భుతమైన ప్రతిభ కనబరిచిన చిన్నారులను ఆయన ఆశీర్వదించారు. తెలుగు కళలను భావితరాలకు అందించడానికి కృషి చేస్తున్న చిన్నారుల తల్లిదండ్రులను ఆయన అభినందించారు. ఈ కూచిపూడి నృత్య ప్రదర్శనలో బిందు మాధవి భావన, నీలా, లిఖిత, రిధి అనే చిన్నారులు తమ కూచిపూడి నృత్య ప్రదర్శనను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో నిర్వాకులు సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవా

- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ప్రజా సేవకుడు పల్లె గోపాల్ గౌడ్



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 2 ( నగరనిజం ) : నిరుద్యోగ యువతీ,యువకులకు ఈ జాబ్ మేళా సువర్ణ అవకాశం కల్పిస్తుందని ఆదిభట్ల మున్సిపల్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ప్రజా సేవకుడు పల్లె గోపాల్ గౌడ్ అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని దాదాపు 200 పైగా యువతి,యువకులు జాబ్ మేళాకు హాజరయ్యారు. కొంగరకలాన్ లోని కలెక్టర్ రేట్ కార్యాలయం సమీపంలోని ప్రముఖ ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ చేస్తున్న ఫాక్స్ కాన్ కంపెనీలో పదవ తరగతి ఆపై చదివిన ప్రతి ఒక్క యువతీ,యువకులకు ఇంటర్వ్యూల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. నియోజవర్గంలో నిరుద్యోగ సమస్యను తీర్చేందుకు ఫాక్స్ కాన్ కంపెనీ యాజమాన్యంను కోరగా వెంటనే స్పదించి ఇలాంటి జాబ్ మేళాకు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. దాదాపు ఈ కంపెనీలో ఇంకా పదివేలకు పైగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, ప్రతి ఒక్క నిరుద్యోగి వచ్చి ఇంటర్వ్యూలో పాల్గొని ఉద్యోగం సాధించాలని కోరారు. ఈ జాబ్ మేళా ఇంకా కొనసాగుతూనే ఉంటుందని మండల వారిగా జాబ్ మేళా లు కొనసాగుతాయని అన్నారు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మొదటి ప్రాధాన్యత ఉంటుందని జీతంతో పాటు భోజనం, ట్రాన్స్ పోర్ట్ సౌకర్యం అదనంగా ఉందని ఇలాంటి ఉన్న కంపిని మన ప్రాంతానికి రావడం మా ప్రాంత యువతీ యువకుల అదృష్టమని ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్న పాక్స్ ఖాన్ కంపిని యజమాన్యంకు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఆర్ సిబ్బంది శ్రీకాంత్, వినయ్, సందీప్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

- మైనర్ల డ్రైవింగ్ టార్గెట్ గా తనిఖీలు చేపట్టిన పోలీసులు
- డ్రైవింగ్ చేస్తూ పట్టుబడ్డ 10 మంది మైనర్లపై కేసులు నమోదు
- లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ 20 మందిపై కేసులు నమోదు
- వాహనాలు సీజ్





రాజేంద్రనగర్, ఫిబ్రవరి 2(నగరనిజం ప్రతినిధి):రాజేంద్రనగర్ పరిధిలో ఇటీవల జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మైనర్ యువకులు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు అలర్ట్ అయ్యారు. ఆరాంఘర్ చౌరస్తా వద్ద మన్మోహన్ సింగ్ ఫ్లై ఓవర్ పై జరిగిన బైక్ ప్రమాదంలో మైనర్లు ప్రాణాలు కోల్పోవడంతో వాహనాలు నడిపే మైనర్లను లక్ష్యంగా చేసుకొని ట్రాఫిక్ పోలీసులు ఆదివారం నాడు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు.రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట వేయడానికి ట్రాఫిక్ పోలీసులు నడుం బిగించారు. ఈ మేరకు మైనర్లు వాహనాలు నడపడంతో పాటు, లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపే వారి భరతం పట్టే లక్ష్యంతో ట్రాఫిక్ పోలీసులు ఈ స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ మేరకు రాజేంద్రనగర్ పరిధిలోని ఆరాంఘర్, పీడీపీ చౌరస్తా, అత్తాపూర్ ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు వాహనాలు నడుపుతూ పట్టుపడ్డ పదిమంది మైనర్లపై కేసులు నమోదు చేసినట్లు రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు ప్రకటించారు. అదేవిధంగా లైసెన్సులు లేకుండా వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ మరో 20 మందిపై సైతం కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేసినట్లు ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. అదేవిధంగా లైసెన్సు లేకుండా, వాహన పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తప్పవని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు.

# బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌తో పైలెట్ రోహిత్ రెడ్డి, రితేష్ రెడ్డి



**నగర నిజం తాండూర్ ప్రతినిధి ఫిబ్రవరి 2::: వికారాబాద్ జిల్లా తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అయన సోదరుడు రితీష్ రెడ్డితో బీఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావును హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.**

# అంకెల గారడిలా కేంద్ర బడ్జెట్

- ఇది కార్పొరేట్ల అనుకూల బడ్జెట్
- పేదోడికి మొండి చెయ్యి.. కార్పొరేట్ కు పై చెయ్యి
- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పి.జగన్
- పోల్కంపల్లి గ్రామంలో బడ్జెట్ ప్రతులు దగ్ధం



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 2 (నగరనిజం) : కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్ లో ప్రవేశ ప్రవేశపెట్టిన రూ.50,65,345 కోట్ల బడ్జెట్ అంకెల గారడిలా ఉందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పి.జగన్ అన్నారు. కార్పొరేట్ శక్తులకు, బడా పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా ఆరోపించారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశ ప్రవేశపెట్టిన బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్రం ప్రకటించిన బడ్జెట్ లో దేశంలో ఉన్న 40 కోట్ల మంది కార్మికుల ప్రయోజనాలను దెబ్బ తీసే విధంగా బడ్జెట్ రూపకల్పన చేశారని అన్నారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. గ్రామీణ పేదలకు ఎంతో ఉపయోగపడుతున్న ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్ లో తగిన నిధులు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాలకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు నిధులు కేటాయింపులు మొండి చేయి చూపారని విమర్శించారు. ప్రధానమంత్రి ఆవాజ్ యోజన కింద సంవత్సరానికి రెండు కోట్ల ఇండ్లను నిర్మిస్తామని చెప్పిన ప్రభుత్వం బడ్జెట్లో అందుకు తగిన విధంగా నిధులు కేటాయించలేదని విమర్శించారు. నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు చెరుకూరి నర్సింహ్మా, గ్రామ కార్యదర్శి అమనగంటి నర్సింహా, సీనియర్ నాయకులు గూడెం అశోక్, శాఖ కార్యదర్శులు పంది.యాదయ్య, పి.స్వామి, కసరమోని జంగయ్య, పార్టీ నాయకులు కంబాలపల్లి ఇస్తారి, డైరెక్టర్ సార్ల బాలయ్య, కంబాలపల్లి వెంకటేష్,ఏదుల్ల పాండు, అమనగంటి బాల్ రాజ్, చెరుకూరి బాల్ రాజ్, చెరుకూరి యాదయ్య, కట్టెల లక్ష్మణ్, పి.యాదయ్య, కంబాలపల్లి బాలరాజ్, వర్కాల శివ, వి.జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# తాళ్ళపల్లి సంగీత మోహన్ గుప్తాకు సత్కారం



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 2 ( నగరనిజం ) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ మునగనూర్ 1 వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ తాళ్ళపల్లి సంగీత మోహన్ గుప్తా 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం సన్మాన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ సంఘ సేవకురాలు, రాష్ట్ర విశ్వకర్మ సంఘం నాయకురాలు పట్నాల సావిత్రి, మానవహక్కుల వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నపూర్ణ యాదవ్, కాలనీల వాసులు తాజా మాజీ కౌన్సిలర్ సంగీత మోహన్ గుప్తను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. 5 ఏళ్లు ప్రజల సంక్షేమానికి, వార్డు అభివృద్ధికి చేసిన కృషి మరువలేనిదని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాలనీ పెద్దలు సుందర్, శివ, చంద్రశేఖర్, కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.



## గుర్రం గూడ బ్రాంచ్ కిడ్జి స్కూల్ సంస్కార్ వార్షికోత్స వేడుకల్లో ఆకట్టుకున్న చిన్నారి కర్నాటి రోనివర్ణిక నృత్య ప్రదర్శన

**చీఫ్ గెస్ట్ సుధీర్ సంద్ర ,సౌత్ జోనల్ అకాడమిక్ మేనేజర్ అనురాధ, స్కూల్ కరస్పాండెంట్ కిషోర్, ప్రిన్సిపాల్ పూర్ణిమ**

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 2 ( నగరనిజం ) :**

# శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**ఉరుమడ్ల/నగరనిజం: ఉరుమడ్ల ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈరోజు ఫిల్మ్ నగర్ లోని తన నివాసంలో ఉరుమడ్ల గ్రామానికి చెందిన గుత్తా అభిమానులు, శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో హయత్ నగర్ పరమేశ్వర కాలనీ అధ్యక్షుడు సుంకరి వెంకన్న గౌడ్ క్రాంతి గౌడ్, ఉయ్యాల నరేష్ గౌడ్, సుంకరి కిరణ్, ఉపేందర్, అయిత రాజు సాయి, ప్రభాకర్ ,బోయ సాయి, పాకాల మధు, గుత్తా తరుణ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.**

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# నాగోల్ డివిజన్ పరిధిలోని నూతన,ఓలివ్స్ కేఫ్‌ను ,ప్రారంభించిన సామ రంగారెడ్డి చింతల అరుణ సురేందర్ యాదవ్



నగర నిజం/నాగోల్ డివిజన్ పరిధిలోని ఓలివ్స్ కేఫ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ,విచ్చేసిన రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగా రెడ్డి ,నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల ,అరుణ సురేందర్ యాదవ్, ఘనంగా ప్రారంభించారు.,అనంతరం ,కేఫ్ నిర్వాహకులు ముఖ్య అతిథులకు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.కార్పొరేటర్ మాట్లాడుతూ... నాణ్యమైన రుచులతో సుచి శుభ్రతతో పాటించాలని, అలాగే ముందు మరిన్ని బ్రాంచిలు నెలకొల్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కేఫ్,యజమాని అక్షయ్, మహేష్ కుమార్, కుటుంబ సభ్యులు బంధు మిత్రులు ,తదితరులు పాల్గొన్నారు.



# ఇంద్రప్రస్థ కాలనీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం



నగర నిజం/ హ్యుమానిటీ చారిటబుల్ ట్రస్ట్ శ్రీ ఇంద్ర ప్రస్థ కాలనీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం ఫార్ ఉమెన్స్ ఎంపౌర్మెంట్‌లో భాగంగా ఉచిత టైలరింగ్ శిక్షణతరగతులు 2వ. బ్యాచ్ ముగింపు మరియు 3వ. బ్యాచ్ ప్రారంబ సందర్భంగా ముఖ్య అతిథులుగా శ్రీ సామరంగారెడ్డి గారు రంగారెడ్డి (అర్బన్)జిల్లా అధ్యక్షులు మరియు స్థానిక కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ పాల్గొన్నారు. ట్రస్ట్ ఫౌండర్ అధ్యక్షులు. కాలంశెట్టి. లయహరిబాబు అధ్యక్షతన శిక్షణ పొందిన వారిలో ఇద్దరికి లక్కీడ్రా తీసి అందులో గెలుపొందిన అభ్యర్థులకు ఉచితంగా 2 కుట్టు మిషన్స్ ఉచితంగా ప్రధానం చేయడం జరిగింది. మిగితా సభ్యులకు సర్టిఫికెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ట్రస్ట్ వైస్ ప్రసిడెంట్. వరకుమార్, సెక్రెటరీ నీరజ రెడ్డిట్రెస్సరర్ కాశినాథం, కాలనీ పెద్దలు ఎ. వెంకటేశ్వర్లు, గోపాల్, కృష్ణారెడ్డి, నర్సింహా రెడ్డి, సుమతి, రజని తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఎన్టీఆర్ విద్యాసంస్థలో వసంత పంచమి సందర్భంగా ఘనంగా సరస్వతి పూజ



మొయినాబాద్ ఫిబ్రవరి 02 (నగర నిజం) మండల పరిధిలోని హిమాయత్ నగర్ గ్రామ సమీపంలో గల ఎన్టీఆర్ విద్యాసంస్థలో ఘనంగా వసంత పంచమి సందర్భముగా సరస్వతి పూజ వేద పండితులచే ఘనంగా భక్తి శ్రద్ధలతో సరస్వతి పూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ,ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ ఎం.వి రామారావు కాలేజీ అండ్ స్కూల్ ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు





ఆర్కేపురం/నగర నిజం : ఆర్కే పురం డివిజన్ పరిధిలోని టెలిఫోన్ కాలనీలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో శ్రీ హంపి విరుపాక్ష విద్యారణ్య భారతి స్వామి వారి సమక్షంలో జరుగుతున్న పుష్కర కుంభాభిషేక మహోత్సవములు ఐదు రోజులో భాగంగా మూడవరోజు వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాస కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఆ అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వరప్రసాద్, సెక్రెటరీ ప్రభాకర్ రెడ్డి, కోశాధికారి రాములు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాఘవేంద్ర సాయి, ఆలయ అడ్వైజర్స్ అరవింద్, రమణయ్య, నాగేశ్వరావు, పాల్గొన్నారు.


# మన్సురాబాద్ బ్రాంచ్ శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా వసంతి పంచమి వేడుకలు






మనసురాబాద్/నగర నిజం: దిల్‌సుఖ్‌నగర్ డివిజన్ మన్సూరాబాద్ బ్రాంచ్ లో శ్రీ చైతన్య స్కూల్ లో ఆదివారం నాడు వసంత పంచమి సందర్భంగా పాఠశాలలో సరస్వతీ దేవి పూజ ఘనంగా నిర్వహించారు. వసంత పంచమి అనేది వసంత ఋతువు ప్రారంభాన్ని విద్య, కళల జ్ఞాన దైవమైన పండుగ అలాంటి ఈ పండుగ శ్రీ చైతన్య పాఠశాలలో సరస్వతీ పూజతో ప్రారంభించి రాబోయే విద్యా సంవత్సరం నకు సంబందించిన అడ్మిషన్స్ ప్రారంభించారు. చాలా మంది విద్యార్థులు శ్రీచైతన్య విద్యా, విధానాలు నచ్చి పాఠశాలలో చేరటానికి ఆసక్తి కనబరిచారు. ప్రిన్సిపాల్ అనుసమ సకల విద్యా స్వరూపిణి పరాశక్తి జ్ఞాన ప్రదాయిని శ్రీ సరస్వతి అమ్మవారి కరుణ కటాక్షాలు విద్యార్థులు పై ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సతీష్, ఆర్ఐ వెంకట్ రెడ్డి , ఏవో ఆనంద్, డీన్ రత్నం, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మన ఆలోచన ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం





నాగోల్/నగరనిజం : నాగోల్ లోని మన ఆలోచన కార్యాలయంలో మన ఆలోచన వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు అధ్వర్యంలో విశ్వ బ్రాహ్మణ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నాడు ఎంతో జరిగింది. ఈ సందర్భంగా వచ్చినవారు ఈ శిక్షణ శిబిరంలో విశ్వబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించారు. అనంతరం కటకం నర్సింగ్ రావు మాట్లాడుతూ బీసీలు రాజ్యాధికారం సాధించాలంటే బీసీలంతా ఏక తాటి పైకి రావాలని పిలుపునిచ్చారు. అగ్రకులాల అధిపత్యాన్ని అంతం చేయాలంటే బీసీలు తప్పకుండా సంఘటితం కావాలని సూచించారు. దానికి అనుగుణంగానే మన ఆలోచన అనే శిక్షణ శిబిరం ప్రారంభించామని, బీసీలు అన్ని రంగాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను, జరుగుతున్న అన్యాయాలను ఎండగడతామన్నారు. ఇంక భవిష్యత్తులో దీని కార్యచరణ పెద్ద స్థాయిలో ఉంటుందన్నారు. విశ్వ బ్రాహ్మణ కులస్తుల సమావేశం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మన ఆలోచన వ్యవస్థాపక సభ్యులు దొంత ఆనందం, సభా అధ్యక్షులు కంపోజు నరహరి చారి, అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాథం, సల్వా చారి, మరోజు రాజు చారి, విశ్వ బ్రాహ్మణ కుల మేధావులు, విద్యావేత్తలు, బీసీ ఉద్యమకారులు పాల్గొన్నారు.

# మన ఆలోచన ఆధ్వర్యంలో గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం





నాగోల్/నగర నిజం :నాగోల్ లోని మన ఆలోచన ప్రధాన కార్యాలయంలో మన ఆలోచన వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ అధ్వర్యంలో గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం ఎంతో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్నవారు గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుపుతూ బీసీలు ఏకతాటిపైకి వచ్చి ఐక్యతగా ఉండేందుకు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అనంతరం కటకం నర్సింగ్ రావు మాట్లాడుతూ బీసీల ఐక్యతకు ఈ శిక్షణ శిబిరం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం నరసింహ గౌడ్, మన ఆలోచన వ్యవస్థాపక సభ్యులు దొంత ఆనందం, దేవేందర్ జి, గుండ్ల ఆంజనేయులు గౌడ్, ప్రతిభ స్కూల్ శేఖర్ గౌడ్, హైకోర్టు బార్ అసోసియేషన్ కౌన్సిల్ వైస్ చైర్మన్ సునీల్ గౌడ్, బ్లూ ఇండియా పార్టీ ప్రెసిడెంట్ బొంగు ప్రసాద్ గౌడ్ , పవన్ సాయి హాస్పిటల్ ఫౌండర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్, బీసీ రాష్ట్ర సంఘం అధ్యక్షుడు దుర్గయ్య గౌడ్, సీనియర్ హైకోర్టు అడ్వకేట్‌సుంకరి జనార్ధన్ గౌడ్, జేరిపోతుల నాగరాజు గౌడ్, పబ్బురి దేవేందర్ గౌడ్, అడ్వకేట్‌వర్కల రాజు గౌడ్, వేముల రమేశ్ గౌడ్, బొంగు వెంకటేశ్ గౌడ్, కె.వి గౌడ్, సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు అయిల్లి వెంకన్న గౌడ్, తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు జగన్ గౌడ్, పొలగొని శ్రీనివాస్ గౌడ్, గోధ లింగుస్వామి గౌడ్, బోయపల్లీ శ్రీరాములు గౌడ్, జగన్నాథం ప్రవీణ్, గౌడ కుల మేధావులు, విద్యావేత్తలు, బీసీ ఉద్యమకారులు పాల్గొన్నారు.

# తెలంగాణకు నిధులు తీసుకురావడంలో పూర్తిగా విఫలం

## - ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి-



బడంగ్‌పేట్ /నగరనిజం: కాంగ్రెస్,బిజెపి ఎంపీలు ఉన్న పెద్దగా ఉపయోగం లేదని తెలంగాణకు నిధులు తీసుకురావడం లో పూర్తిగా విఫలమయ్యారని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని 26 డివిజన్ లో శ్రీ శ్రీ హెూమ్స్ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ కి వెళ్లి కేంద్ర మంత్రులు అనేక సార్లు కలిసి ఏం సాధించారని ప్రశ్నించారు. నగరంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేను గెలిపించారు అని కక్ష తో నియోజకవర్గానికి సంబంధించిన నిధులను నిలిపివేయడం అన్యాయమని తెలిపారు.ఎమ్మెల్యేగా నేను పెట్టిన ప్రపోజలను క్యాన్సల్ చేసి ఓడిపోయిన కాంగ్రెస్ పార్టీ కి చెందిన వ్యక్తికి ఎలా SDF నిధులు సాంక్షన్ చేస్తారని మండిపడ్డారు.లోకల్ బాడీ కి సంబంధించిన జనరల్ ఫండ్స్ తోనే మంత్రులు వచ్చి ప్రారంభోత్సవాలు చేస్తున్నారు తప్ప ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని మండిపడ్డారు.మహేశ్వరం నియోజకవర్గానికి సంబంధించిన 270 కోట్ల రూపాయలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నిలిపి వేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి, రామిరెడ్డి మాజీ కార్పొరేటర్లు సర్రెడ్డి వెంకట్ రెడ్డి, ఏనుగు రామ్ రెడ్డి, ముత్యాల కృష్ణ, శ్రీశ్రీ హెూమ్స్ కాలనీ అధ్యక్షుడు ఎం రంజిత్ గౌడ్, జనరల్ సెక్రెటరీ లక్ష్మీ నరసింహ రెడ్డి, కోశాధికారి వెంకటకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ పల్లపు శ్రీనివాస్, సత్యనారాయణ , శ్రీనివాస్ రావు. సీనయ్య. యాదయ్య. సూర్య వర్ధన్ రెడ్డి. రవీందర్ రెడ్డి. సిద్ధి రాములు. గణపతి రెడ్డి. జయరాం రెడ్డి. నితిన్. శ్రీకాంత్. కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathnagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE